పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 51 | వరంగల్ | మంగళవారం, 04 నవంబర్ 2025 | పేజీలు : 03



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో

## అత్తాకోడళ్ల ప్రచారం

- బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

3 లో



# రైతులు అధైర్య పడొద్దు

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- కొడకండ్ల, పాలకుర్తి మండలాల్లో కలెక్టర్ పర్యటన
- దెబ్బతిన్న ప్రతి పంటను సర్వే చేయాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:**

మొంథా తుఫాన్ వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాలకి దెబ్బతిన్న పంటలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. కొడకండ్ల మండలం నర్సింగాపురం, ఏడునూతల, పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో దెబ్బతిన్న వరి, పత్తి, టమాట పంటలను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మళ్ళీ తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో రైతులు కోతకి వచ్చిన దాన్యాన్ని త్వరగా కొనుగోలు కేంద్రాలకి తరలించాలన్నారు. తిరుమల రైస్ మిల్లు ను కలెక్టర్ సందర్శించి ఎటువంటి తరుగు, కోత లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైస్ మిల్లు నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, మండల వ్యవసాయ, విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అవగాహనపై రిఫ్రెషర్ శిక్షణ

ఆర్థిక అవగాహనపై రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమం - వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటీ (VIDS), అనంతపురం ఆధ్వర్యంలో జనగమ జిల్లా పాలకుర్తిలో నిర్వహించారు. గ్రామీణ స్థాయిలో ఆర్థిక విద్యను బలపరచడం, ఆర్థిక అంతర్నికరణ (Financial Inclusion) కార్యక్రమాల విస్తరణను మరింతగా పెంపొందించాలన్న కార్యక్రమానికి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఆర్థిక అవగాహన ప్రాధాన్యతను, అలాగే భారత ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాధాన్యంగా తీసుకుంటున్న ఆర్థిక అంతర్నికరణ లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఎస్.వి.వి.ఎస్.ఎన్. మూర్తి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (LDM) పలువురు అధికారులు పాల్గొన్నారు.







# స్థానిక సమస్యలపై బీజేపీ దీక్ష

*భాగాల నవీన్ రెడ్డి*



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** భారతీయ జనతాపార్టీ (బీజేపీ) పాలకుర్తి మండల కార్యవర్గ సమావేశం సోమవారం స్థానిక సోమేశ్వర వేడుకల మందిరంలో బీజేపీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్ సభాధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు పాలనా వైఫల్యం కారణంగానే నిధులు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుబడి ప్రజలు నిత్యం సమస్యలతో బాధపడుతున్నారని, అమలు కానీ హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు.అర్హులైన నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూం ఇళ్ళు పంపిణీ చేయాలని,మొంథా తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే అధికారులను క్షేత్ర స్థాయి కి పంపి పంట నష్టం వాటిల్లిన ప్రాంతాల్లో పర్యటించి రైతుల వివరాలు సేకరించి తక్షణమే నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, తీవ్రంగా నష్ట పోయిన రైతులకు ఎకరాకు యాబై వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకొని బీజేపీ పట్ల సానుకూల దృక్పథంతో ఉండే విధంగా నిరంతరం కృషి చేయాలని,స్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 06 తేదీన బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ నేతృత్వంలో 24గంటల దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో జిల్లా సీనియర్ నాయకులు దొంగరి మహేందర్ ,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, మండల ఉపాధ్యక్షులు , మామిండ్ల వెంకన్న,పబ్బ సంతోష్, మండల కార్యదర్శి ఈర్ల రాజు, నాయకులు శంకర్ ,కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాల రాస్తున్న కేంద్ర ప్రభుత్వం

- **7న సిఐటియు జిల్లా 4వ మహాసభలు**
- **సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న ఆరోపించారు.సోమవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలు సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల హక్కులను హరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు *కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి రానున్న రోజుల్లో సిఐటియు ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికులకు కనిత వేతనాలు ఇవ్వాలని, సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యతను కార్మికులకు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని. రానున్న రోజుల్లో అన్ని రంగాల కార్మికులందరూ భాగ్య సామ్యం కావాలని ఈనెల 7న జనగామ జిల్లా కేంద్రంలో సిఐటియు నాలుగవ జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జి కుమార్, జి పరశురాములు, ఉప్పలయ్య, కరీం, యాదగిరి, సమ్మయ్య, సారయ్య, సందీప్, పుల్లయ్య, అబ్బాస్, రాజు, సోమయ్య,నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఎమ్మెల్యే కడియం పర్యటన



**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి 4వ తేదీనధర్మసాగర్ మండలం, ఉనికిచర్ల లో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువు కట్టను పరిశీలిస్తారు.వేలేరు మండల కేంద్రం నందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మురావత్ లక్ష్మణ్ నాయక్ నూతన గృహ ప్రవేశం వేడుకు హాజరవుతారు.స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరుకావాలని కోరారు.



# కాంగ్రెస్‌లోకి బీజేపీ మహిళా నాయకురాలు

**పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ఆధ్వర్యంలో చేరిక**

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** బోరబండ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ మహిళా నాయకురాలు విజయ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆత్మవిశ్వాసాన్ని తిరిగి నిలబెడుతున్న శక్తి. రాష్ట్ర అభివృద్ధి, మహిళా సాధికారత దిశగా పార్టీ చేస్తున్న కృషి ఫలితంగా అనుభవజ్ఞులు, నిబద్ధతగల నాయకులు కాంగ్రెస్ వైపు వస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డిప్యూటీ మేయర్ సతీమణి హబీభా సుల్తాన స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సమన్వయ కమిటీ చైర్మన్‌గా ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యమకారులఎమ్మెల్సీ సమన్వయ కమిటీ చైర్మన్ గా ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం ను ఉద్యమకారుల సంఘాలు ఎన్నుకున్నారు. ఉద్యమకారుల సంఘాలతో వారంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయనున్నారు.ఉమ్మడి పది జిల్లాల వేదికగా ఉద్యమకారులతో నవంబర్ నెలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తారు. డిసెంబర్ మూడో 3వ తేదీన తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతచారి వర్ధంతిని ఎల్బీనగర్ చౌరస్తాలో ఉద్యమకారులతో సభ ఏర్పాటు చేయనున్నారు. ఉద్యమకారులకు డిసెంబర్ నెలలో ఉద్యమకారులకు తీపి కబురు చెప్పనున్న ఉద్యమ రథసారథి కోదండరాం.

# పాలకుర్తి నరసింహారామ సిద్ధాంతి శత జయంతి



పాలకుర్తి వాణి, కొడకండ్ల: పాలకుర్తి నరసింహారామ సిద్ధాంతి శత జయంతి ఉత్సవాలు సోమవారం నిర్వహించారు. మానుకోట వేద పండితులు వేదం మూర్తులు నరసింహ మూర్తి స్మార్త ఆగమ విద్యా గణపతి అనే బిరుదుతో భద్రకాళి గుడి చైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా కొడకండ్ల దేవాలయం ప్రాంగణంలో దేవాలయ చైర్మెన్ పాలకుర్తి గౌతమ్ శర్మ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో వేద పండితులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

పాలకుర్తి వాణి, దేవరుప్పుల: కుటుంబ కలహాలతో బావిలో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దేవరుప్పుల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై సుజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన చిట్టబోయిన మహంకాళి తండ్రి కొండయ్య సోమవారం ఉదయం బావి దగ్గరికి వెళ్తున్నానని చెప్పారు. ఇంట్లో చెప్పి బావిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలిపారు. మహంకాళి కూతురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.



# పామాయిల్ రైతులకు అవగాహన సదస్సు

**పాలకుర్తి వాణి పాలకుర్తి టౌన్ :**

పాలకుర్తి రైతు వేదికలో సహకార శాఖ ఆధ్వర్యంలో పామాయిల్ చెట్ల పెంపకం గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో పాలకుర్తి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర పరశురాం నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో నూనె గింజల పంటల సాగు చాలా తక్కువ విస్తీర్ణంలో సాగు అవుతుందన్నారు. అందుకు ప్రత్యామ్నాయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ నూనె గింజల పంట సాగుకు ప్రత్యేకమైన ప్రోత్సాహకాలను సబ్సిడీ రూపంలో అందజేస్తుందని తెలియజేస్తూ నూనె గింజల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. కార్యక్రమానికి హార్టికల్చర్ ఆఫీసర్ సందీప్, పాలకుర్తి వ్యవసాయ అధికారి కరుణాకర్, సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ స్వర్ణలత, పిఎసిస్ చైర్మన్ గోనే మైసులు, ఆయిల్ ఫెడ్ పాలకుర్తి ఫీల్డ్ ఆఫీసర్ వరుణ్, పీఏ సిఎస్ ఎల్లారాయిని తొర్రూరు కార్యదర్శి యం.రణధీర్, పాలకుర్తి సొసైటీ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార జోరు

■ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నేతృత్వంలో ఇంటింటి ప్రచారం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచార శరవేగంగా సాగుతోంది. బోరాబండ డివిజన్ ఇంచార్జ్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి , బోరాబండ డివిజన్ ఇంచార్జ్ పాల కుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వ హించారు.ఈ ప్రచార కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వర్ రావు కూడా పాల్గొని ప్ర జలతో మమేకమయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం



లో తెలంగాణలో ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రాబోయే ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించి ప్రజలు అదే నమ్మకాన్ని మరోసారి చాటాలని కోరారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో

# అత్తాకోడళ్ల ప్రచారం

■ బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టి పి సి సి వైస్ ప్రెసి డెంట్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి చేపడుతున్న ప్రచారం జోరు అందుకుంది. అత్త కోడళ్ళ ప్రచా రంతో ప్రజలు బ్రహ్మరథం పడుకున్నారు.బీఆ ర్ఎస్ పది ఏండ్లలో చేయలేని అభివృద్ధి కాంగ్రెస్ రెండు ఏండ్లలో చేసిందని ఎన్నికల ప్రచారంలో ప్రజల వివరించారు.కల్వకుంట్ల ఫ్యామిలీ అభివృద్ధిని ఓర్వలేకపోతుందని, ప్రజలు ఇచ్చిన రిటైర్మెంట్ ను ఇండ్లల్లో ఎంజాయ్ చేసుకోవాల ని సూచించారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి 25 వేల మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ, తెలంగాణను నిలువెల్లా దోచింది కేసీఆర్ అని అన్నారు.

# వీరులను మరువొద్దు

**పాలకుర్తి వాణి, మహబూబాబాద్ :** దోపిడీ పీడనలేని పేదల రాజ్యం కోసం ప్రాణాలకు ఇచ్చిన వీరుల ను మరువద్ద ని సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూ రులోని పార్టీ ఆఫీస్ వద్ద పార్టీ సీనియర్ నాయకులు పెద్దకాసు కొమురుమళ్ళు జెండా ఎగురవేయగా రవి హాజరై ప్ర సంగించారు. భారతదేశంలో కొనసా గుతున్న దోపిడి, పీడన అణిచివేతలకు వ్యతిరేకంగా ఎంతో విలువైన ప్రాణాలు అర్పించిన వీరులను వారి త్యాగాలను ప్ర జలలో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఇటీవల చూసిన భారీ వర్షాలతో పెద్ద ఎత్తున దెబ్బతిన్న రైతన్న ఆదుకోవడా నికి ప్రభుత్వ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఉన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు స్పందించి జాతీయ విపత్తు కింద పంట దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాల ని కోరారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఉమ్మగాని సత్యం, మండల నాయకులు పాల్గొన్నారు.



# వరద ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

**పాలకుర్తి వాణి, వరంగల్:** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరంగల్ మండలంలోని రామ న్నపేట, ఖిలా వరంగల్ పరిధిలోని మల్లు స్వరాజ్యం కాలనీలు నీటమునిగిన నేపథ్యంలో కాలనీలలో చేస్తున్న సర్వేను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. కలె క్టర్ వరదల వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, నిర్వాసితులతో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని, వారికి అవసరమైన సహాయం ప్రభుత్వం ద్వారా అందించేలా చర్యలు తీసుకొంటామని అన్నారు. నీట మునిగిన గృహాలు, ఆస్తి నష్టం వివరాలను ఏన్యూమరేటర్లు నమోదు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. నష్టపరిహారం ప్రక్రియను సమ ర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి అర్హ కుటుంబానికి సహాయం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. దెబ్బతిన్న రహదారులు, కాలువలు, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, తక్షణ మరమ్మతులు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సమస్యల ను తక్షణమే పరిష్కరించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్, రెవెన్యూ అధికారులు, ఎన్యుమరేటర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# శ్రీసోమేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవం

**జనగామ, మన చౌరాస్తా :** జనగాం జిల్లా పా లకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీన ర్సింహస్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం కార్తీక దీపోత్సవం వైభ వంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. దీపోత్స వంలో పాల్గొన్న మహిళలకు తాంబూలం, ప్రసాదం వాయినంగా అర్చకులు అందజేశా రు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341